## ఉగాది ఏర్పట్లపై సన్నాహక సమావేశం

**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి13, ప్రభాతవార్త**

శ్రీగిరిక్షేత్రంలో ఏప్రిల్ 6 వ తేది నుండి 10 వ తేది వరకు జరుగనున్న ఉగాది మహోత్స వాల ఏర్పాట్లపై బుదువారంనాడు కార్యలయ సమావేశ భవనములో కార్యనిర్వహణాదికారి డి.పెద్దిరాజు ఆధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో దేవస్థానం డ్యూప్యూటి ఈఓ. దేవస్థానం అన్ని విబాగాల అధిపతులు(యూనిట్ అఫీసర్స్), పర్యవేక్ష కులు, ఉభయ దేవాలయాల ప్రధా నార్చకులు, స్థానాచార్యులు సంబందింత సిబ్బంది పాల్గొన్నారు.అదే విధంగా శ్రీశైలం పోలీస్ సర్కిల్ ఇన్స్పేక్టర్ ఎం.ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఈఓ డి.పెద్దిరాజు మాట్లడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయని చెబుతూ సిబ్బంది అందరికి ధన్యవాదాలు తెలియజేసారు. ఉత్స వాలకు కర్ణాటక రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుండి కాకుండా మహరాష్ట్రలోని వివిద ప్రాంతాల నుండి ఆదిక సంఖ్యాలో ఉత్స వాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని కోణాల నుండి తగిన జాగ్రత్తలు తీసుకుంటూ,ఆయా ఏర్పాట్లన్ని పూర్తి చేయవలసిందిగా సంబందిత అదికారులను ఆదేశించారు.కాలినడకన అటవిమార్గంలో వచ్చే భక్తులకు ముఖ్యంగా మంచినీటిని అందించడంలో ప్రత్యేక శ్రద్ధ



కనబరచాలని అన్నారు.అదే విధంగా తాత్కలిక వసతి,మంచినీటి సరఫరా,స్వచ్ఛంద సేవకుల సహకారం,దాతల సహకారం, విధ్యుద్ధికరణ,వైద్యఆరోగ్య సేవలు, పారి శుధ్యం, సూచికబోర్డులు, పుష్పాలంకరణ, సాంస్కృతిక కార్యక్రమాలు,సమాచార కేంద్రాల ఏర్పాట్లు అన్ని కార్యక్రమాలను సజావుగా పూర్తిచేయాలని అన్నారు.ఉగాది మహోత్స వాలను విజయవంతంగా నిర్వహించేందుకు సంయుక్తంగా సహకరించాలని చెప్పారు.

## కను'పాప'ను కనురెప్ప.. కాటేస్తే..!

- బోసి నవ్వులు మూగబోయాయి..
- కసాయి తండ్రి చేతిలో కన్నబిడ్డ బలి..
- గొంతు కోసి చంపిన కర్కషుడు..





తండ్రి ఫైల్‌ఫోటో

**కనుపాపను కాపాడే కనురెప్ప కాటేస్తే పరిస్థితి ఎలా ఉంటుందో.. కనుపాపను ఎవరు రక్షిస్తారో తెలియని స్థితిగా మారింది ఓ చిన్నారి.. కసాయి తండ్రి చేతిలో పసిమొగ్గ నలిగిపోయి బోసి నవ్వులు మూగబోయాయి.. కర్కశంగా మారిన తండ్రి కత్తితో 18 నెలల పసిగుడ్డును చిదిమేసిన సంఘటన కోసిగి మండలం జంపాపురం గ్రామంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది..ముసి ముసి నవ్వులతో ఇంట్లో అందరిని అలరిస్తూ చూడడానికి ముద్దులొలికే చిన్నారిని పనిపాటా లేని జులాయి తండ్రి పొట్టన బెట్టుకున్నాడు..కన్న కూతురు కళ్లేదుగే విగత జీవిగా మారడంతో కన్నతల్లి కడుపు కోతను ఎవ్వరు తీర్చలేనిదిగా, తల్లి రోధనతో గ్రామంలో విషాదఛాయలు నెలకున్నాయి.. వివరాలను పరిశీలిస్తే..**

**జంపాపురం(కోసిగి), మార్చి 13, ప్రభాతవార్త**

జంపాపురం గ్రామానికి చెందిన ఆశీర్వా దమ్మకు ఖగ్గల్‌కు చెందిన శాంతప్ప అనే వ్యక్తితో గత 5 సంవత్సరాల క్రితం వివాహం అయింది.. అయితే భార్య కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తుండగా భర్త జులాయిగా తిరుగుతూ నిత్యం మద్యం సేవిస్తూ భార్యను వేధించేవాడు.. వీరికి చాలా ఏళ్లకు పాపాయి పుట్టింది.. పాపకు వర్షిత అని పేరుపెట్టి అల్లారు ముద్దుగా చూసుకుంటూ ఉండేది..

• వివరాలు 2లో

## వర్గ పోరుతో.. జయాపజయాలు ఎవరికో...!

- వైసీపీ .. టీడీపీ ఇంచార్జులతో జతకట్టని నేతులు
- ఆశావాహుల .. దారెటో...?
- పరిచయ వేదికను నిర్వహించిన టీడీపీ

**త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికలకు అన్ని రాజకీయ పార్టీలు నువ్వా.. నేనా... అనే రీతిలో సర్వం సిద్ధం చేసుకుంటున్న విషయం తెలిసిందే. గత 40 ఏళ్ల నాటి కలను ఈ సారైనా కలను సాకారం చేసుకోవాలనే లక్ష్యంతో టీడీపీ పార్టీ అడుగులు వేస్తుండగా, అదే తరహాలోనే వచ్చే ఎన్నికల్లో మళ్లీ కోడుమూరు అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీని గెలిపించుకొని ముచ్చటగా మూడవ సారి గెలిచి ఇక్కడ మరో మారు కంచుకోటగా నిలుపుకొని హ్యాట్రిక్ సాధించుకోవా లనే లక్ష్య సాధనలో ఆ పార్టీ కూడా ఈ ఎన్నికలను ఎంతో సవాళ్లకు ప్రతి సవాళ్లుగా చేసుకునే రీతిలో రాజకీయ పోరును సాగిస్తున్నారు. ఈ ఎన్నికల్లో వైసీపీ,టీడీపీ పార్టీల మధ్య పోటీ త్రీవంగా నెలకొనే అవకాశాలు ఉన్నాయి. అందుకే ఎన్నికల సమరంలో ఎవరి ధీమా వారికి ఉన్నా .. ఈ పోరులో రెండు పార్టీల్లోను వర్గ పోరు రాజకీయాలు తీవ్ర స్థాయిలో నడుస్తున్నాయి. వర్గ పోరు వల్ల ఆయా పార్టీలకు చెందిన అభ్యర్థుల విజయాలు ఎలా.. ఉంటాయో ... అనే వాటిపై రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు.**

• వివరాలు 2లో



**కోడుమూరు, మార్చి 13, ప్రభాతవార్త :** అధికార పార్టీకి చెందిన కోడుమూరు శాసన సభ్యులు డాక్టర్ సుధాకర్ ఇంత వరకు తెరపైకి రావడం లేదు. అదే విధంగా ఇదే స్థానం కోసం ఎన్నో ప్రయాత్నాలు సాగించిన ఆశావాహుల కూడా వైసీపీ ఇంచార్జ ఆదిమూలపు సతీష్‌తో జతకట్టడం లేదు. ఇలా వైసీపీ పార్టీకి పలు రాజకీయ కారణాల వల్ల దూరంగా ఉన్న వారి ప్రమేయాలు లేక పోతే వచ్చే ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి విజయం ఎలా ఉంటుందనే కోనంలో కూడా రాజకీయ విశ్లేషకులు అంచనాలు వేసుకుంటున్నారు.

కుడా చైర్మన్‌తోనే గ్రామాలను పర్యటిస్తున్న కోడుమూరు వైసీపీ ఇంచార్జ **ఆదిమూలపు సతీష్ :** కోడుమూరు వైసీపీ ఇంచార్జుగా ఆదిమూలపు సతీష్ నియామకం అయిన నాటి నుంచి నేటి వరకూ కూడా నియోజకవర్గంలో ఆయా గ్రామాలల్లో కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డితోనే పర్యటనలు సాగిస్తున్నారు. ఇదే పార్టీకి చెందిన కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్, ఆశావాహులైన సంద్య విక్రమ్ కుమార్, గీతాశ్రీ, సి.హెచ్ మద్దయ్య, మాజీ శాసన సభ్యులు ఎం.మణిగాంధీ, పరిగెల మురళీక్రిష్ణలను ఇంత వరకు ఇంచార్జుతో కలిసి రావడం లేదు. అందరినీ కలుపుకొని ఎన్నికల్లో వెళ్లాలని వైసీపీ అధినేత, రాష్ట్ర...

## ఏపీలో గ్రూప్-I మెయిన్.. పరీక్ష రద్దు

### - హైకోర్టు సంచలనిర్ణయం

**నంద్యాల విద్య, మార్చి 13, ప్రభాతవార్తః**

ఆంధ్ర ప్రదేశ్‌లో ఏపీపీఎస్‌సి ద్వారా నిర్వహించిన గ్రూప్-1 మెయిన్ పరీక్షలను రద్దుచేస్తున్నట్లు బుధవారం ఏపీ హైకోర్టు ప్రకటించింది. 2018లో గ్రూప్-1 మెయిన్ పరీక్షలు ఏపీపీఎస్‌సి నిర్వహించింది. కొందరు విద్యార్థులు హైకోర్టును ప్రశ్నాపత్రాల డిజిటల్ వ్యాల్యుయేషన్‌పై కోర్టును ఆశ్రయించారు. జూలై 22వ తేది 2022లో ఏపీపీఎస్‌సి గ్రూప్-1 పరీక్షా ఫలితాలు ప్రకటించింది. జవాబు పత్రాలను మ్యాన్యువల్ మూల్యాంకానికి తిరిగి రావాలని కోర్టు అదేశించింది దీంతో మెయిన్ పరీక్ష ఫలితాలు నిలిపివేసింది. దీంతో 6 నెలల్లో తిరిగి ఎగ్జామ్ పెట్టాలని ప్రభుత్వాన్ని అదేశిస్తు హైకోర్టు ఉత్తర్వులు అదేశించింది. మూల్యాం కణంలో చేసిన తప్పిదానికి నిరుదో ్యగులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈసారైన పరీక్షలు సజావుగా నిర్వహించాలని వారు కోరుతున్నారు.



## అర్హులైన లబ్దిదారులు రుణాలు పొందాలి : బి.వై.రామయ్య

**కర్నూలుకలెక్టరేట్, మార్చి13, ప్రభాతవార్త:**

ప్రధాన మంత్రి సూరజ్ పోర్టల్ ద్వారా అర్హులైన లబ్దిదారులు రుణాలు పొంది వాటిని సద్వినియోగం చేసుకోవాలని కర్నూలు నగర మేయర్ బి.వై.రామయ్య తెలిపారు.బుధవారం షెడ్యూలు కులాలు,వెనుకబడిన తరగతులు మరియు పారిశుద్ధ్య కార్మికుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ వారి ఆర్థిక అభ్యున్నతికి చేయూతనివ్వడానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పీఎం సూరజ్ పోర్టల్‌ను వర్చువల్ విధానంలో ప్రారంభిం చారు.ఈ వర్చువల్ కార్యక్రమాన్ని పాత మున్సిపల్ కౌన్సిల్‌హాల్ నందు మేయర్ బి.వై.రామయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసకుమార్,సాంఘిక సంక్షేమశాఖ జేడీ రంగలక్ష్మిదేవి తదితరులు పాల్గొని వీక్షించారు.ఈ సందర్భంగా బి.వై.రామయ్య మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ షెడ్యూలు కులాలు,వెనుకబడిన తరగతులు మరియు పారిశుద్ధ్య కార్మికుల ఆర్థికాభివృద్ధి కల్పించడానికిగాను సూరజ్‌పోర్టల్ ప్రారంభించడం జరిగిందని ఈ పోర్టల్ ద్వారా దినసరి కూలీలు ఎటువంటి ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా వారు సొంతంగా రుణాలు పొంది స్వయం ఉపాధి పొందే అవకాశం ఉంటుందన్నారు.అదే విధంగా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసకుమార్ మాట్లాడుతూ ఎవరైతే దినసరి కూలీలు స్వయం ఉపాధి చేసుకునేందుకుగాను నేరుగా లక్ష రూపాయల వరకు రుణసదుపాయం ఎటువంటి దళారులులేకుండా ప్రాసెసింగ్ ఫీజు లేకుండా సరైన డాక్యుమెంట్లతో నేరుగా రుణం పొందే అవకాశం ఉంటుందన్నారు.ఈ పోర్టల్ ద్వారా రుణాలు పొందిన వారికి ఇన్సూరెన్స్ సదుపాయం ఉందని ఈ కార్యక్రమాన్ని వివిధ రాష్ట్రాలు,జిల్లాల నుండి లబ్దిదారులు పాల్గొని వీక్షించగా ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఆరు రా ష్ట్రాలకు చెందిన లబ్దిదారులు ముఖాముఖి చర్ ్చించి అభిప్రాయాలు తెలుసుకున్నారు.అనంతరం 66 మంది స్త్రీ నిధి మహిళలకు ఎన్‌ఎస్‌ఎఫ్‌బీసీ కింద రుణపత్రాలు అందజేశారు.ఒక్కొక్కరికి రూ.50వేలు చొప్పున మొత్తం రూ.33లక్షల మెగా చెక్కును బి.వై.రామయ్య,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్‌కుమార్ లబ్దిదారులకు ఇవ్వడం



జరిగింది.ఈ కార ్యక్రమంలో సాంఘిక సంక్షేమశాఖ జేడీ రంగలక్ష్మిదేవి, ఎల్‌టీఈఎం రామచంద్రరావు, రాష్ట్ర మహిళా మోర్చ జనరల్ సెక్రటరీ సూరవరం గీతామాధురి, ఓబీసీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి మంజునాథ్ మరియు లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.





## ముఖ్యమంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత...

**: పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్, డిఐజి, ఎస్పీ**

**కర్నూలు, మార్చి 13, ప్రభాతవార్త :**

రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మో హన్ రెడ్డి కర్నూలు పర్యటనక ఏర్పాట్లను అధికారులు పర్యవేక్షించారు. నగర సమీపంలోని జగన్నాథ గట్టుపై ఈనెల 14 వ తేదీన జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు సీఎంశంకుస్థాపన చేయనున్న సందర్భంగా హెలిపాడ్, సభాస్థలి వద్ద ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన, డీఐజీ సి హెచ్ విజయా రావు ,ఎస్పీ కృష్ణ కాంత్ పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా అత్యంత పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు ఉండాలని కలెక్టర్ , డీఐజీ లు ఎస్ పి సూచించారు.హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రిని కలవడానికి వచ్చే ప్రముఖుల ను ఒక పద్ధతి ప్రకారం తీసుకొని పోయే ఏర్పాటు ఉండాలని సూచించారు. రోప్ పార్టీ చాలా చురుగ్గా వ్యవహరించాలని సూచించారు. ముఖ్యమంత్రి సెక్యూరిటీ అధికారుల సూచనల మేరకు ప్రాంగణం మొత్తం బారికేడింగ్ లు ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యమంత్రి జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం భూమి పూజ కార్యక్రమం విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్, డి ఐ జి, ఎస్పి అధికారులను కోరారు. ఈ పర్యటనలో జాతీయ న్యాయ విశ్వవిద్యాలయ ప్రాజెక్ట్ డైరెక్టర్ జయరాం రెడ్డి , సీఎం సెక్యూరిటీ అధికారి



విశ్వనాథం, డి.ఎస్.పి విజయ్ శేఖర్, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ , కల్లూరు తహ శీల్దార్ మునివేలు , విద్యుత్ శాఖ డీఈ సుబ్బన్న మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.






## పరుగులు తీస్తున్న... ఆత్మకూరు రాజకీయాలు..!



- : అధికారం, ప్రతిపక్ష పార్టీలలో ఎవరికివారే గెలుపు దీమా
- : శ్రీశైలం నియోజకవర్గంలో పూటకు ఒక రాజకీయం
- : త్వరలోనే వైసిపి పార్టీనీ వీడి టిడిపిలో భారీ చేరికలు
- : పార్టీ క్యాడర్‌ను కాపాడుకునే విదంగా అధినేతలు
- : వైసిపి, టిడిపి పార్టీల మధ్యలో హోరాహరిగా రాజకీయం
- : ఎన్నికల షేడ్యుల్డ్‌కోసం నేతల ఎదురుచూపులు

2లో

**ఆత్మకూరు మార్చి13, ప్రభాతవార్త:**

ఎన్నికల సమయం సమీపించిన నేపథ్యంలో నేడు, రేపో ఎన్నికల షేడ్యుల్డ్ విడుదల అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నప్పటికి నియోజకవర్గంలో అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు ఎదురుచూపులు చూస్తున్నారు. మరోవైపు శ్రీశైలం నియోజకవర్గంలోని ఆత్మకూరు ప్రాంతంలో రాజకీయాల కోసం పరుగులు తీస్తున్న నేతలని చెప్పవచ్చు. త్వరలోనే వైసిపి వీడి టిడిపిలో భారీ చేరికలు కొనసాగించే కసరత్తును తెలుగుదేశం పార్టీ మొదలు పెట్టింది. ఇదే తరహాలో వైసిపి పార్టీలో భారీ చేరికలను...

## ఎస్సీ కాలనీలో రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

**మిడుతూరు, మార్చి13, ప్రభాతవార్త;**

మండలంలోని నాగలూటి గ్రామంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద మంజూరైన రూ.9 లక్షల నిధులతో ఎస్సీ కాలనీలో సీసీ రోడ్లు నిర్మాణానికి సింగిల్‌విండో చైర్మన్ తమ్మిదల నాగతులసిరెడ్డి భూమిపూజ చేశారు. గ్రామంలో ఇప్పటికే కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేశామన్నారు. ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి సహాయ సహకారంతో గ్రామ సర్పంచ తమ్మి దల ఉషారాణి, వైకాపా నాయకులు తమ్మిదల సర్వేశ్వర రెడ్డిల ఆధ్వర్యంలో సీసీ రోడ్లు నిర్మాణం చేపట్టడం జరిగిందని సింగిల్‌విండో చైర్మన్ తెలిపారు. ఈ కార్య క్రమంలో తమ్మిదల చిన్నపుల్లారెడ్డి, పెద్ద ఎల్లారెడ్డి, కట్టా నాగిరెడ్డి, చిన్న ఎల్లారెడ్డి, ఉప మండలాధ్యక్షుడు తుపాకుల నభిరసూల్, రాంభూపాల్‌రెడ్డి, కరీం, సుధాకర్‌రెడ్డి, సాములు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.













## వైభవంగా గంగాభవాని దేవి ముఖద్వారం ప్రారంభోత్సవం



**పెద్దకడుబూరు,మార్చి 13,ప్రభాతవార్త :** మండల పరిధిలో చిన్నతుంబళం మజార గ్రామమైన బాపురంలో వెలసిన గంగాభవాని దేవి ముఖద్వారం ప్రారంభోత్సవ వేడుకలు బుధవారం వైభవంగా జరిగాయి. రాయచూర్‌కు చెందిన భరత్ అనే భక్తుడు దాదాపు రూ.30లక్షలతో ముఖద్వారాన్ని నిర్మించారు. నేడు జరిగే రథోత్సవ వేడుకలు దృష్టిలో ఉంచుకుని మాధవ రం-ఆదోని రోడ్డు దగ్గర చిన్నతుంబళం క్రాస్ దగ్గర నిర్మించిన ముఖద్వారాన్ని ఆలయ పీఠాధిపతులు శ్రీ బసలింగమ్మ అవ్వ చేతుల మీదుగా వేలాది మంది భక్తుల మధ్య క్షేత్ర ముఖద్వారాన్ని ప్రారంభించారు. ఈ వేడుకలకు గ్రామ పెద్దలు, వైసిపి,టిడిపి నాయకులు పాల్గొని అవ్వ ఆశీస్సులు తీసుకున్నారు. వేడుకల సందర్భంగా ఎస్ఐ మహేష్‌కుమార్ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ముఖ్యమంత్రి గారు జోలదోరసి...
## రాజోలి రిజర్వాయర్లను నిధులు కేటాయించండి

**-కుందూ పోరాటసమితి కన్వీనర్ కామని వేణుగోపాల్‌రెడ్డి**

**నంద్యాల, మార్చి 13, ప్రభాతవార్త:** 23-12-2019న పునాది రాళ్ళు వేయబడి టెండర్లు కూడ పూర్తిచేసుకొని ముంపు రైతుల పొలాలకు రేట్లు ఖాయం చేసుకొని వారితో అగ్రిమెట్లు కూడ చేసుకొని వీలైనంత త్వరగా డబ్బులు ఇస్తామని ఇప్పటికి డబ్బులు ఇవ్వని రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని కుందూ రైతు పోరాట సమితి కన్వీనర్ కామని వేణుగోపాల్‌రెడ్డి ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. సిఎం పర్యటనను దృష్టిలో పెట్టుకొని పత్రికల వారితో మాట్లాడుతూ రిజర్వాయర్ల నిర్మాణాల్లో పొలాలు కోల్పోయిన రైతుల పరిస్థితి బాగోలేదని సదరు పొలాన్ని ఏవరికి అమ్మడానికి కానీ, బ్యాంకుల్లో లోన్లు తీసుకోవడానికి కానీ అవకాశం లేక చాల ఇబ్బందులు పడుతున్నారు. రెండు రిజర్వాయర్ల ముంపు రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. తాను 20 సంత్సరాలుగా ప్రతిపాదిస్తున్న కుందూ చెక్‌డ్యాంలు, బ్రిడ్జి కమ్ బ్యారేజిలు కనీసం కొన్ని అన్నా రిజర్వాయర్లతో పాటు నిర్మిస్తే కుందూ పరివాహక ప్రాంతాల్లో నీటి ఎద్దడి ఉండదన్నారు. కుందూ పరివాహక ప్రాంతం తాగు సాగునీటి పరిష్కారం కుందూలో రిజర్వాయర్ల నిర్మాణం చెక్‌డ్యామ్‌లు, బ్రిడ్జి కమ్ బ్యారేజ్‌ల నిర్మాణం మాత్రమే పరిష్కారమని వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు.

## 14న జరిగే ధర్నాను జయప్రదం చేయండి

**దేవనకొండ,మార్చి 13,ప్రభాతవార్త :** కార్మికుల,రైతుల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 14వ తేదీన ఢిల్లీలో జరుగుతున్న మహా ప్రదర్శనకు సంఘీభావంగా 14న కర్నూలు జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో జరుగు ధర్నా జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి నరసరావు,ఏపి రైతుసంఘం మండల గౌరవ అధ్యక్షులు వై కండప్ప,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు యూసుఫ్‌లు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన దేవనకొండ నందు ఉమ్మడి రైతు,కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన నాలుగు కార్మిక చట్టాలు కార్మిక రంగానికి పూర్తిగా నష్టం చేస్తున్నాయని గతంలో ఉన్న కార్మిక చట్టాలను కొనసాగించాలని,రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరను చట్టబద్దత కల్పించాలన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరణ చేసే విధానాన్ని మానుకోవాలన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లు బిగించాలనే ఆలోచనను విరమించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల నాయకులు వీరస్వామి,ఉమ్మడి కార్మిక సంఘాల నాయకులు మహదేవ,హనుమప్ప,భాష,రామాంజి, రంగస్వామి, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

## గీతాంజలికి న్యాయం జరగాలి




**నంద్యాల టౌన్, మార్చి 15, ప్రభాతవార్త:** గీతాంజలి మృతికి సంతాపంగా మహిళలతో క్యాడిల్ ర్యాలీ నిర్వహించిన శిల్పా మహిళా సహకార్ చైర్మన్ శిల్పారవిసింగారెడ్డి, మున్సిపల్ చైర మ్‌న్ మాబున్నిసా, ఏపీఎస్పీడిసిఎల్ డైరెక్టరు శశికళారెడ్డి, దేశం సులోచన వందల మంది మహిళలు పాల్గొని ఐటిడిపి మరియు జనసేన వారు సోషల్ మీడియాలో ట్రోల్స్ చేయడంతో గీతాంజలి మస్థాపనానికి గురై రైలు కిందపడి చనిపోవడం జరిగింది.తెనాలికి చెందిన గీతాంజలికి వైసీపీ ప్రభుత్వం ఇళ్ళస ్థలానికి చెందిన రిజిస్ట్రేషన్ పత్రాలను ఎమ్మెల్యే శివకుమార్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. రిజిస్ట్రేషన్‌పత్రా లను అందుకున్న గీతాంజలి ఆనందంతో రానున్న ఎన్నికల్లో జగనన్నకు ఓటు వేస్తానని చెబుతూ ఆనందం వ్యక్తం చేయడం జరిగింది. ఇది జీర్ణించుకోలేని పచ్చ సోషల్ మీడియా, జనసేన వారు కొందరు అకతాయిలు చేసిన ట్రోల్స్‌కు మనస్థాపం చెంది గీతాంజలి రైలు కింద ఆత్మహత్యప్రయత్నం చేసింది. తీవ్రంగా గాయపడిన గీతాంజలి చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందా రు. ఈఘటన రాష్ట్రంలో సంచలనం రేగింది. మృతికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మహిళా సంఘాలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తు గాంధీచౌక్ నుండి శ్రీనివాససెంటర్ వరుకు ర్యాలీ నిర వ్హహించారు. మహిళా వైసీపీ కౌన్సిలర్లు, కార్యకర్త_లు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## జనసేన కీలక నాయకుడు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ

**మద్దికెర,మార్చి 13,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరకు చెందిన గద్దల శాంతరాజ్ ప్రస్తుతం జనసేన పార్టీలో కీలక నాయకుడిగా జనసేన ప్రతి కార్యక్రమాన్ని తన భుజాలపై వేసుకుని పార్టీ పుట్టినప్పటి నుండి నేటివరకు అనేక కార్యక్రమాలు కొనసాగిస్తూ కొనసాగిస్తూ అదేవిధంగా జై భీమ్ మండల అధ్యక్షుడిగా మండలంలో చలామణి అవుతున్నాడు. ప్రజల బాగోగు కోసం రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉంటానని బుధవారం స్పష్టం చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు వైసిపి పార్టీ నుండి పిలుపు రావడం జరిగిందని ఏదైనా పార్టీ తరుపున లేక ఇండిపెండెంట్‌గా అనేది మండలంలో మా అనుచరులతో మాట్లాడి నిర్ణయాన్ని వెల్లడిస్తానని ఆయన అన్నారు. గతంలో సర్పంచ్‌గా కూడా మా కుటుంబంలో బరిలో నిలువగా అత్యధిక ఓట్లు రావడం జరిగిందన్నారు. అయితే జనసేన-టిడిపి పార్టీలో సఖ్యత లేకపోవడం వల్ల ఆయన ఇలా చేస్తున్నాడా..నియోజకవర్గంలో ప్రజల బాగోగుల కోసం ఎమ్మెల్యే బరిలో నిలుచుంటున్నాడా..అని పలువురు చర్చించుకుంటున్నారు.

## మద్యంలో పట్టుబడ్డ వాహనాలు వేలంపాట

**మంత్రాలయం,మార్చి 13,ప్రభాతవార్త:** అక్రమంగా కర్ణాటక మద్యం తరలిస్తూ పట్టుబడ్డ వాహనాలను వేలం వేస్తున్నట్లు ఎక్సైజ్ సిఐ భార్గవరెడ్డి బుధవారం విలేకరులకు తెలిపారు.వివరాల మేరకు ఈనెల 15వ తారీఖున అనగా శుక్రవారం ఎమ్మిగనూరు సెబ్ స్టేషన్ నందు ఉదయం 11:00 గం.లకు ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరిండెంట్ కర్నూలు వారి ఆధ్వర్యంలో ఈ వేలంపాట ప్రారంభమవుతుందన్నారు.ఈ వేలంపాటలో పాల్గొనాలన్న ఆసక్తి గలవారు 10:00 గం.లకు ఆధార్,పాన్‌కార్డ్ కాపీలతో సెబ్ ఆఫీసుకు రావాలన్నారు.వాహనం అప్‌సెట్ ప్రైస్‌నందు 10 శాతం అమౌంట్ డిపాజిట్ చేసి వేలంపాటలో పాల్గొనాలన్నారు.వాహనం దక్కించుకున్న వారు వెంటనే వేలంపాట అమౌంట్‌ను జిఎస్‌టి చలానా రూపంలో చెల్లించి వాహనాన్ని పొందవచ్చున్నారు.

## వైకాపాను వీడి తేదేపాలో చేరిన 80 కుటుంబాలు



**బనగానపల్లెరూరల్,మార్చి13,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఐ.వి.పక్కీరారెడ్డి ఆధ్వర్యంలో అవుకు మండలం చెర్లోపల్లె గ్రామానికి చెందిన ఎనమల నారపురెడ్డి, కుంచెపు రామచంద్రుడు,మట్టల రమణ,షేక్షావలి,చాంద్‌బా షా,హుస్సేన్‌బాషా,డ్రైవర్ బాషా,పండిపోటి రమణ,ముక్కల శ్రీరాములు,మంజుల వెంకటరమణ,ముక్కల వెంకటేశ్వర్లు,దేరంగుల నాగేష్,నర్సిపల్లె రామయ్య,కొండప్ప తదితర వైకాపాకు చెందిన 80 కుటుంబాల వైకాపా నాయకులు,కార్యకర్తలు,సానుభూతి కుటుంబాలు వైకాపాను వీడి బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి సమక్షంలో బుధవారం తేదేపాలో చేరారు.ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి పార్టీలో చేరిన వారికి స్వయంగా తేదేపా కండువాకప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించడంతోపాటు పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ 2014 నుండి 2019 వరకు తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప తరువాత ఎక్కడ అభివృద్ధి జరగలేద న్నారు.చెర్లోపల్లె పంచాయతీ అభివృద్ధి తేదేపా అధికారంలో ఉండగా జరిగిందన్నారు.వేల మంది నిరుద్యోగులు అభివృద్ధిలేక పరిశ్రమలు రాక ఉద్యోగావకాశాలులేక యువత నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.35 రోజుల్లో ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా తేదేపాకు అవకాశం ఇచ్చి గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి కోరారు.అలాగే పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో బీసీ జనార్ధన్‌రెడ్డిని గెలిపించుకోవలేకపోవడం మన దురదృష్టకరమని నాడు కొత్తగా ఏర్పడిన నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థికలోటు ఉన్నప్పటికి బనగానపల్లె నియోజకవర్గంలో రూ.1800కోట్లతో అభివృద్ధి బాటలో నడిపిన ఘనత మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డిదేనన్నారు.రానున్న ఎన్నికల్లో బీసీ జనార్ధన్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించుకుందామని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్వీ శివరామిరెడ్డి, కె.బాలనాగిరెడ్డి,గౌరు రామిరెడ్డి,తేదేపా యువనాయకులు కాత్రెడ్డి మల్లికార్జునరెడ్డి,తేదేపా నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## బిజెపి నుండి వైసిపిలోకి చేరిక

**:- సిఎం జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరిక**



**హోళగుంద,మార్చి 13,ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెద్దగోనెహాల్ గ్రామంలో బుధవారం ప్రేమవర్ధన్‌రెడ్డి కుటుంబంతో మరో 10కుటుంబాలు బిజెపి పార్టీ నుండి వైకాపా పార్టీలోకి చేరారు. వీరికి ఆలూరు వైకాపా ఇంచార్జ్ బి విరుపాక్షి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరామన్నారు. జగనన్న వెంట నడిచి వచ్చే ఎన్నికల్లో వైకాపా గెలుపుకు కృషి చేస్తామన్నారు. అనంతరం విరుపాక్షి మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ఆలోచన,అభివృద్ధిని చేసి చూపించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. పేదప్రజల పక్షపాతి,మహిళల పక్షపాతి సిఎం జగనన్న అన్నారు. ప్రతి పేదబిడ్డ మంచిగా చదువుకోవాలనే ఉద్దేశ్యంతో అమ్మఒడి,విద్యాదీవెన, వసతిదీవెన తదితర పథకాలు అందించి వారికి అండగా నిలిచారన్నారు. ఏ పేదవాడు కూడా వైద్యం కోసం అప్పులు చేయకూడదని ఆరోగ్యశ్రీ,గ్రామాల్లో హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేసిన ఘనత సిఎం జగన్‌దేనన్నారు. ఈ కార్యక్రమంలో జేసిఎస్ కోఆర్డినేటర్ తెర్నేకల్ సురేంద్రరెడ్డి,మండల కన్వినర్ షఫీవుల్లా,ఎంపిపి తనయుడు ఈసా,ప్రహ్లాద్‌రెడ్డి,వెంకట్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, నందీష్,రంగస్వామి,మల్లారెడ్డి,తిక్కన్న,ఎస్‌కె గిరి,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలు అదుపులో ఉంచడం కోసం రూట్ మార్చ్




**తుగ్గలి,మార్చి 13,ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని తుగ్గలి పోలీస్‌స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక గ్రామాలైన ఎద్దులదొడ్డి, పెండేకల్ ఆర్ఎస్, రాంపల్లి, బొందిమడుగుల,మారెళ్ల,ముక్కెళ్ల లో బుధవారం పత్తికొండ రూరల్ సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి కేంద్ర బల గాలు ఎస్ ఎస్ బి తుగ్గలి సిబ్బందితో రూటు మార్చ్ నిర్వహించారు. మం డలంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండ భద్రతపై ప్రజలకు భరోసా కల్పించడం కొరకు రూటు మార్చ్ నిర్వహి ంచారు. శాంతి భద్రతలు కాపాడటానికి పోలీసులు నిరంతరం కృషి చేస్తు న్నామని అన్నారు. ఎన్నికల్లో భాగంగా ముందస్తు భద్రత చర్యలు చేపట్ట బోతున్నామని పేర్కొన్నారు. ఇందుకు ప్రజలు సహకరించాలని సిఐ తెలిపారు.

## మహిళల హక్కుల కోసం ఎమ్మార్పీఎస్ పోరాటం



**కొలిమిగుండ్ల,మార్చి13,ప్రభాతవార్త:** సమాజంలో మహిళల హక్కుల కోసం ఎమ్మార్పీఎస్ తన వంతు పోరాటం సాగిస్తుందని ఏపీ ఎమ్మార్పీఎస్ కొలిమిగుండ్ల మండల కమిటీ అధ్యక్షులు కృష్ణయ్య మాదిగ పేర్కొన్నారు.బుధవారం కొలిమిగుండ్ల మండలంలోని బెలుంశింగవరం గ్రామంలో ఏపీఎమ్మార్పీఎస్ మార్చి 15న తలపెట్టిన చలో విజయవాడ పోస్టర్‌ను ఎమ్మార్పీఎస్ నాయకులు,మహిళా కార్యకర్తలు ఆవిష్కరించారు. 15న జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విజయవాడలో తలపెట్టిన మహిళా మేల్కొ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తరలిరావాలని పేర్కొన్నారు.ఏపీఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య మాదిగ ఆధ్వర్యంలో మహిళా అభ్యున్నతి కోసం ప్రభుత్వం చేపట్టాల్సిన పనులు,ఉచిత విద్యుత్,ఆరోగ్య భద్రత తదితర అనేక అంశాల పై ఏపీఎమ్మార్పీఎస్ పోరాటం సాగిస్తుందని కృష్ణయ్య మాదిగ అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు తిమ్మక్క,లక్ష్మిదేవి, పుల్లక్క,ఓబుళమ్మ,బాలలచ్చమ్మ,భాగ్యలక్ష్మి,హరిప్రణీష్,పలువురు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎర్రగుంట్లలో విషాదము విషపు పాలు తాగి పసిపాపి,,తల్లిమృతి



**నంద్యాల, మార్చి13,ప్రభాతవార్తప్రతినిధి :** శిరువెల్ల మండలంలోని ఎర్రగుంట్ల గ్రామంలో విషము తాగిన తల్లి పాలు తాగడముతో నాలుగు నెలల పసిపాప తల్లి మృతి చెందిన సంఘటన కళ కళము రేపింది. వివరాలోకి వెల్లితే శిరువెల్ల మండలంలోని ఎర్రగుట్ల గ్రామానికి చెందిన వెంకటసుబ్బారెడ్డి కూతురు హిందుమతి(26)ను చాగలమర్రి చెందిన సుబ్బారెడ్డికి ఇచ్చి వివాహము జరిపించారు వారి వివాహజీవితములో ఇద్దరు సంతానము కలిగారు గత ఏడాది క్రితము హిందుమతి తల్లి మృతి చెందినది దీనితోఇటీవల తల్లి హిందుమతికి భూతములాగ కనిస్తుందని ఆరోగ్యము సరిగా ఉండటము లేనిబందువులు చెబుతున్నారు. ఇలాంటి తరుణంలో గత నాల్గు రోజులక్రితము చాగలమర్రి నుండి నాలుగు నెలల పాపను వెంట పెట్టుకుని పుట్టిఇళ్లు అయిన ఎర్రగుంట్ల రావడము జరిగింది. అయితే మంగళవారము అమె మతి స్థిమితము తప్పి ఇళ్ల ముంగిట కళాపు చల్లె పొందు తాగుడము జరిగింది. అదే సమయంలో పాప ఏడుస్తుందని పసిపాపకు పాలు ఇవ్వడము ఇద్దరు అపస్మారక స్థితిలోకి వెళ్లారు హుటా హుటిన అసుపత్రికి తరలించారు అనంతరము మెరుగైన వైద్యము కోసం నంద్యాల ప్రభుత్వం అసుపత్రికి తరలించారు అక్కడికి చేరుకునే లోపే ఇద్దరు మృతి చెందారు.

## బిసిల సంక్షేమం టిడిపితోనే సాధ్యం



**ప్యాపిలి మార్చి13(ప్రభాతవార్త):** బిసిల సంక్షేమం టిడిపితోనే సాధ్యమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వరరావుయాదవ్ అన్నారు. మండల పరిధిలోని జలదుర్గం గ్రామంలో బుధవారం జయహో బిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి బిసి డిక్లరేషన్‌ను ప్రకటించిందని గుర్తు చేశారు. బిసిలకు 50 సంవత్సరాలకే ఫించన్‌ను నాలుగువేల రూపాయలను అందిస్తామని, చేతివృత్తులపై ఆధారపడిన బిసిలకు పనిముట్లు, రాయితీరుణాలను ఇస్తామన్నారు. టిడిపి ప్రభుత్వం ఏర్పడిన తరువాత బిసిల రిజర్వేషన్లను 33శాతానికి పెంచి రాజకీయ పదవులు బిసిలకు దక్కేవిధంగా కృషి చేస్తామని ప్రకటించారు. రానున్న ఎన్నికలలో టిడిపి విజయానికి బిసిలు కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు.బిసిలంటే టిడిపి..టిడిపి అంటే బిసిలను నిరూపించాలని కోరారు. డోన్ నుండి టిడిపి అభ్యర్థి కోట్ల విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో టిడిపిని అత్యధిక స్థానాలలో టిడిపి అభ్యర్థులను గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాల్సిన బాధ్యత బిసిలపై ఉందన్నారు.జిల్లా బిసి సెల్ కమిటి అధ్యక్షులు ప్రజా వైద్యశాల మల్లికార్జున, ఆర్ఇ.నాగరాజు, గండికోట రామసుబ్బయ్య, రమణగౌడు,నబిరసూల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలను గాలికి వదలిన కాటసాని-ఎన్నికల్లో ప్రజలే బుద్ధిచెబుతారు-బిసి



**కోవెలకుంట్ల,మార్చి 13,ప్రభాతవార్త :** రైతుల సమస్యలను స్థానిక యంయల్ఎ కాటసానిరామిరెడ్డి గాలికి వదిలారని రాబోవు ఎన్నికల్లో ప్రజలే సరిఅయిన గుణపాఠము చెబుతారని మాజీ యంయల్ఎ బిసి జనార ్దనరెడ్డి అరోపించారు. సూపరు సిక ్స కార్యక్రమంలో బాగంగా బుదవారము సాయంత్రము కోవెలకుంట్ల పట్టణంలోని సంతపేటలో అయన పర్యటించారు. ఈసందర్బముగా స్థానిక యంయల్ఎ కాటసానిపై తీవ్ర పదజాలాలతో అరోపనలు చేశారు. అనంతకు ముందకు అయనకు సంతపేటలో యువకులు జనసేన తెలుగు దేశం కార్యకర్తలు ఘనస్వాగతము పలికారు.ఈసందర ్బముగాఅయన మాట్లాడుతూ రైతులకు ఇన్పుట్స్ సబ్సిడీ లోన్స్‌రైతులకు సకాలంలో సాగున్నీరు. సాంకేతిక పనిముట్లు ఇవ్వడములో ఎమ్మెయల్ కాటసాని విఫలము అయ్యారని విమర్శించారు. భూగర్బ జలాలు తగ్గిపోయి రైతులు నానా తంటాలు పడుతుంటే వారిని అదుకోవడము ఘోరంగా విఫలము అయ్యాడని చెప్పారు. రైతులకు ఇన్పుట్స్ సబ్సిడీలు సాంకేతిక పనిముట్లు ఇవ్వక రైతుకు సరియిన గిట్టుబాటు ధరలు లేక నాగేళ్లుగా రైతులు ఇబ్బందులు పడుతూనే ఉన్నారని అరోపించారు. అలాగే తెలుగు దేశం ప్రభుత్వం వస్తే రైతులకు అన్ని విదాలుగా అదుకుని వారికి అన్నదాత పథకము ద్వారా రాష్ట్రంలో ఉన్న ప్రతి రైతుకు ఏడాదికి రూ 20000 రూపాయాలు అర్ధిక సహాయం అందించాలని తెలుగు దేశం నిర్ణయిందని చెప్పారు. ఎక్కడ చూసిన యువత నిరుదో ్యగులుగా ఉన్నారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెం దరు వదులుతామని మాట తప్ ్పన అసమర్ధ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అని అరోపించారు. తెలుగు దేశం ప్రభుత్వం వస్తే యువగళము పథకము ద్వారా అంద్రప్రదేశ్ లోని 20లక్షల నిరుద్యోగులకు ఉపాది మరియు ప్రతి నిరుద్యోగిరి యువగలము నిధి కింద నెలకు రూ 3000తెలుగు దేశం ప్రభుత్వం అదికారములోకి రాగానే ఇస్తుందని చెప్పారు. ఈకార్యక్రమంలో బివిప్రసాదరెడ్డి గడ్డంఅమరనాదరెడ్డి డాక్టరుపేరా శ్రీదరరెడ్డి, జనసేననాయులు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన

**-మాజీ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి**



**గోనెగండ్ల మార్చి ,13 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లలోని స్థానిక బస్టాండ్ ఎదుట చలివేంద్రంను మాజీ ఎమ్మెల్యే,టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీవీ జయనాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీవీ జయనాశ్వరరెడ్డి మాట్లాడుతూ వెసవిలో ప్రజల దాహర్థిని తీర్చేందుకే చలివేంద్రంను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు..ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. గ్రామాలు అభివృద్ధి చెందాలన్నా,గ్రామ సమస్యలు తీరాలన్నా టీడీపీ తోనే సాధ్యం అన్నారు.సూపర్ సిక్స్ పథకాల ద్వార ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని ఆయన తెలిపారు.రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించాలంటే టీడీపీ అధికారంలోకి రావాలని కోరారు.ఇం దుకు గాను ప్రజలు వచ్చే ఎన్నికలలో టీడీపీని గెలిపించాలని కోరారుఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నజీర్‌సాహెబ్,ప్రధాన కార్యదర్శి తిరుపతయ్యానాయుడు,టౌన్ అధ్యక్షుడు రమేష్ నాయుడు,భా రతం రహంతుల్లా,బేతాళ బడేసాహెబ్,నూరఅహ్మద్,రామాంజినేయులు,అడ్వకేట్ చంద్రశేఖర్, రమేష్‌ఆచారి,చంద్ర,ఉట్ల రంగస్వామి,మునిస్వామి,జైపాల్, నాయుడు,లక్ష్మికాంత్,రఫిక్,పకృద్దిన్,అబ్ధుల్,మిన్నల్లా,శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఘనంగా మరికాంబదేవి దేవర ఉత్సవాలు....



**కౌతాళంరూరల్, మార్చి13, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన కౌతాళంలో బుధవారం మరికాంబదేవి దేవర మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. భక్తులు ఉదయం నుంచి అమ్మవారి ఆలయానికి చేరుకుని పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం నియోజకవర్గ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి సోదరుడు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాసరెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆయనకు ఆలయ నిర్వాహకులు, కార్యకర్తలు శాలువాలు, పూలమాలలు వేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టీడీపీ పార్టీ అధికారంలోకి రావాలని, నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని అమ్మవారిని వేడుకున్నట్లు చెప్పారు. ఈ యేడాది బాగా వర్షాలు కురిసి రైతులు పాడి పంటలు బాగా పండాలని, అన్నివర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి అడివప్పగౌడ్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నబసప్ప, తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటపతిరాజు, టీడీపీ జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి కొత్రేష్‌గౌడ్, టీడీపీ కౌతాళం పట్టణాధ్యక్షులు కాశీ విశ్వనాథ్, కురువ సంఘం మండల అధ్యక్షులు, మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు టిప్పుసుల్తాన్, టీడీపీ సీనియర్ నాయకులు కురువ వీరేష్, టీడీపీ బీసీ సెల్ జిల్లా కార్యదర్శి కురుగోడు, ఆర్‌టీఎస్ అసెంబ్లీ ఇన్‌చార్జి దశరథ రాముడు, డాక్టర్ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు రాజానంద్, దమ్ములదిన్నె రమేష్‌గౌడ్, బాపురం వెంకట్‌రెడ్డి, బీసీ సాధికార సభ్యులు సిద్ధు, కుంటనహాల్ దొడ్డనగౌడ, బదినేహాల్ ఉమేష్‌గౌడ్, సోమనాథ్, గాబ్రీలు, ఉరుకుంద ఆటో నరసింహులు, ఓబులాపురం నరసింహులు, ప్రకాష్, ఐటీడీపీ మంజునాథ్, బసలదొడ్డి కురువ కృష్ణ, దిద్ది ఉసేని, ఎరిగేరి వీరేష్, టీడీపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కర్నూల్‌లో జివిమాల్ వస్త్ర ప్రపంచం ప్రారంభం



**కర్నూలు న్యూసిటి, మార్చి 13, ప్రభాతవార్త:** వస్త్ర ప్రపచంలో 75 సంవత ్సరాల సుదీర్ఘ అనుభవంతో దూసుకెళ్తు నేడు కర్నూలులో వెంకటేష్ థియోటర్ ఎదురుగా సిని తార సంయుక్త మీనన్ మరియు బి వై రామయ్య చేతుల మీదుగా ఘనంగా ప్రారంభమయింది. ముందుగా సీనితార సంయుక్త మీనన్ జ్యోతి ప్రజల్వన చేసి షోరూంను ప్రారంభించారు. ఈసందర్భంగా బి వై రామయ్య మాట్లాడుతూ రోజు రోజుకు వస్త్ర ప్రపచంలో కొత్త దనాన్ని వెరైటిలను పరిచయం చేస్తున్న జివి వ స్త్ర మహాల్ కర్నూలులో ప్రాంరభం కావవం కర్నూలు ప్రజలకు ఎంతో ఆనందదాయకమన్నారు. సీని సంయుక్త మీనన్ మాట్లాడుతూ కరూ ్నలు నగరానికి మొదటిసారిగా విచ్చేశానని కర్నూలు ప్రజల ఎంతో అధారాభిమానాలు చూపించారని అలాగే వరల్డ్ క్లాస్ వెరైటిలను అందిస్తున్న జివి మహాల్ కర్నూలులో ప్రారంభం కావడం చాల సంతోషకరమన్నారు.జివి మహాల్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఖమ్మం, గుడివాడ, రాజమండ్రి, మిర్యాలగూడ, కొత్తగూడెం, సత్తుపల్లి, జంగారెడ్డిగూడెం, బీదర్, కోదాడ, నంద్యాల, తాడేపల్లిగూడెం, అమలాపురం తదితర ప్రాంతాల్లో ఉండి నేడు కర్నూలులో ప్రారంభమయిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటకలో లక్షల మంది హృదయాలు గెలుచుకుని జివి మహాల్ కర్నూలులో సరికొత్త స్టోర్‌ను ప్రారంభించారు. కుటుంబం కోసం అత్యుత్తమ అంతర్జాతీయ ఫ్యాషన్ స్టైల్స్‌అరుదైన డిజైన్లతో ఇంటిల్లివారికి స్వాగతం పలుకుతుందని జివిమాల్ వారి నాణ్యతని, విస్తారమైన రేంజ్‌ను కాంపిటిటివ్ ధరల్ని వాగ్దానం చేస్తుంది.

## 14నుండి పులికొండ రంగనాథ స్వామి ఉత్సవాలు

**పత్తికొండ,మార్చి 13,ప్రభాతవార్త :** మండల పరిధిలోని పులికొండ గ్రామంలో వెలసిన శ్రీ రంగనాథ స్వామి దేవాలయ ఉత్సవాలు ఈ నెల 14వ తేదీ నుండి 17వరకు జరుగుతాయని ఆలయ కార్యనిర్వహణ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి బుధవారం తెలిపారు. 14న కలశస్థాపన,అంకురార్పణ,15న పల్లకి సేవ,స్వామి వారి అభిషేకం,16న ఉదయం 10గంటలకు స్వామి వారి కళ్యాణం,సాయంత్రం అశేష జనవాహిని మధ్య రథోత్సవం,17న వసంతోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయన్నారు. ఈ రథోత్సవ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులవ్వాలన్నారు.

## ఉపాధి పని రోజుల లక్ష్యాన్ని పూర్తి చేయాలి



**కొత్తపల్లి,మార్చి13,ప్రభాతవార్త :** మార్చి చివరి వారం లోగా ఉపాధి పని రోజుల లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఎంపీడీవో జవహర్ బాబు సూచించారు. ఆయన బుధవారం ఎంపీడీవో కార్యలయంలో ఉపాధిహామి క్షేత్ర,సాంకేతిక సహయకులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా తమకు నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తిచేయాలన్నారు.క్షేత్రస్థాయిలో జరిగిన పనులు కొలతల ప్రకారమే వేతనాలు మంజూరు చేయాలని,ప్రతి కుటుంబానికి జాబ్‌కార్డు ఉండేలా చర్యలు తీసుకోవాలని,చనిపోయిన వారి పేర్లు తొలగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపీవో రేష్మా,ఐటీడీఏ ఏపివో రాజు నాయక్, ఐటీడీఏ సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి



**గోనెగండ్ల మార్చి 13 ప్రభాతవార్త :** ప్రజలు వచ్చే ఎన్నికలలో ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని గోనెగండ్ల సీఐ రామకృష్ణయ్య కోరారు. బుధవారం మండల కేంద్రమైన గోనెగండ్లతో పాటు కున్నూరు గ్రామంలో సెంట్రల్ ఫోర్స్, ఎస్ఎస్‌బీ,గోనెగండ్ల పోలీసులు ఆధ్వర్యంలో గ్రామంలోని పురవీధుల గుండా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.గ్రామాలలో ని ప్రజలకు తోడుగా పోలీసులు ఉన్నారని ప్రజలలో నమ్మకం కగిలించేందుకు గాను కవాతు నిర్వహించినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌బీ అసిస్టెంట్ కమాండర్ రాజేష్,సిబ్బంది పాల్గొన్నారు.

**ADONI MUNICIPALITY**

e-procurement Short Tender Notice

Roc.No.40/2023-24-E1 Dated : 13-03-2024.

Invites Tender Notice under GGMP Funds and General Funds

Down loading Start date and Time : 13.03.2024 @ 4.00 PM

Down loading End date and Time : 16.03.2024 @ 5.00 PM

For further details the tenderer may visit e-procurement platform on **www.tender.apeprocurement.gov.in.** or Cell No.98499 06650

Commissioner, Adoni Municipality.

## వైసీపీకి భారీ షాక్

- 36వ వార్డు నుండి టిడిపిలో చేరిన వైసీపీ నాయకులు



**నంద్యాల, మార్చి 13, ప్రభాతవార్త ప్రతినిధిః** టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎవిఆర్ ప్రసాద్ అధ్వర్యంలో నంద్యాల టౌన్ 36వ వార్డు నుండి వైసీపీ నాయకులు మారుతి రఘు, చిట్టి, ప్రశాంత్, అశోక్, శ్రీను తో పాటు 20 కుటుంబాలు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫరోజ్ సమక్షంలో టిడిపిలో చేరారు. వీరికి ఫిరోజ్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో నంద్యాల్లో అభివృద్ధి చేసింది ఏమిలేదని నగర రోడ్లకు శిలాఫలకాలు వేసుకొని రిబ్బన్ కటింగ్ చేసుకునేది వైసీపీ ప్రభుత ్వమన్నారు. దాదాపు 5 సంవత ్సరాలు పూర్తి కావస్తున్నా బ్రిడ్జిని కూడ పూర్తిచేసుకోలేని అసమర్థ పాలన ఈ వైసీపీ పాలన అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నందా ్యలను నందనవనంగా తీర్చిదిద్దుతామని యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని వారు తెలిపారు.

## వాల్మీకి మహర్షి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కాటసాని



**బనగానపల్లె, మార్చి13, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాల్మీకి మహర్షి విగ్రహాన్ని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డిలు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ రామాయణం రచించిన గొప్ప వాల్మీకి మహర్షి అని తెలిపారు. మండలంలో వాల్మీకులు మొదటి నుంచి మాకు రాజకీయంగా ఉండేవారన్నారు. వాల్మీకులు రాజకీయంగా ఎదగాలని వారి తోడ్పాటునందించేందుకు అన్ని విధాలా సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో విగ్రహదాత గుమ్మనూరు నాగభూపతి, గౌండా సుబ్బయ్య, గోపి, కొప్పెర్ల వెంకటరమణ, రమణయ్య, గోపాల్, తలారి మాధవ, జయన్న, మండ్ల నాగరాజు, కట్టుబడి వెంకటరమణ, జి. వెంకటరమణ, నవీణ్, కునుకుంట్ల పురుషోత్తం నాయుడు, మండలంలోని వాల్మీకి సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ కనీస మద్దతు ధరతో జొన్నలు కొనుగోలు

-జాయింట్ కలెక్టరు రాహుల్‌కుమార్‌రెడ్డి



**నంద్యాల, మార్చి 13, ప్రభాత వార్త ప్రతినిధిః** ప్రభుత్వ కనీస మద్దతు ధరతో రైతుల నుండి జొన్నలను (మహీంద్రా రకం) క్వింటాలు ధర రూ.3,180లతో మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తున్నట్లు జేసి టి రాహుల్‌కుమార్‌రెడ్డి బుధవారం తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులు నెం.255 తేది 12-08-2024 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం కోటా కింద మహేంద్ర వెరైటి సి-43 జొన్నలను ఈక్రాఫ్ చేయించుకున్న రైతుల నుండి మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తామన్నారు. జిల్లాలోని రైతులు ఏవరైతే పౌరసరఫరాల శాఖకు ఇప్పటి వరకు జొన్నల అమ్మకాలు చేయలేదో వారు మాత్రమే మార్క్‌ఫెడ్‌కి జొన్నలు విక్రయించేందుకు అర్హులన్నారు. చిన్నర సన్నకారు రైతులకు ప్రయోజనం కలిగించే విధంగా గరిష్టంగా ఒక రైతుకు 5 ఎకరాల పరిమితిని విధించడం జరిగిందన్నారు. రైతులకు అవసరమైన గోనెసంచులను మార్ ్కఫెడ్ వారే సరఫరా చేస్తారన్నారు. రైతులు సొంతవాహనాలు రవాణాకు ఉపయోగించినా వాటికి సంబంధించిన బాడుగ ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్టర్ నుండి తిరిగి చెలిస్తారన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం నిర్ధేశించిన 22 వేల మెట్రిక్ టన్నుల జొన్నలను కనీస మద్దతు ధరతో పౌరసరఫరాల సంస్థ కొనుగోలు చేసిందనా ్నరు. గడివేముల, వెలుగోడు, పాములపాడు, నంద్యాల, శిరివెళ్ల, ఆళ్లగడ్డ, గోస్పాడు, బండిఆత్మకూరు మండలాల రైతుల నుండి ప్రభుత్వం మద్దతు ధరతో మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసేందుకు సిద్దంగా ఉందన్నారు. జిల్లాలో 14,850 మెట్రిక్ టన్నుల వరుకు రైతులు విక్రయించేందుకు ముందుకు వస్తున్నట్లు తెలిపారు.

## శంఖారావం కిట్ల పంపిణిపై ఆరాతీసిన మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల, మార్చి 13, ప్రభాతవార్త ప్రతినిధిః** నంద్యాల మండలం అయ్యలూరు గ్రామంలో మాజీ మంత్రి, నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ టిడిపి నాయకులతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఫరూక్ అయ్యలూరు గ్రామ టిడిపి నాయకులతో చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోలో పొందుపరిచిన సూపర్ సిక్స్ పథకాలు, శంఖరావం కిట్ల పంపిణి ఎలా జరుగుతుందని అని అడిగి తెలుసుకునా ్నరు. టిడిపి గెలుపులో అయ్యలూరు గ్రామం మెజార్టీ తీసుకురావాలని, సూపర్ సిక్స్ పథకాలు ఇంటింటికి చేరే విధంగా చుసుకోవాలని, బిసి డిక్లరేషన్‌ను కూడ ప్రజలకు వివరించాలని తెలిపారు. ప్రతిఒక్కరు ఓటు వేసే విధంగా ఓట్లపై వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో అయ్యలూరు గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఓట్లు వేసి గెలిపిస్తే వారికి సేవ చేసే విధంగా ఉండాలి - ఎమ్మెల్యే

- రూ.5కోట్ల చేయూత

స్త్రీ నిధి చెక్కుల పంపిణీ



**చాగలమర్రి, మార్చి13, ప్రభాతవార్త:** ప్రజలు ఓట్లువేసి గెలిపిస్తే నాయకుడు వారికి సేవ చేసే విధంగా ఉండాలి కాని బెదిరించే విధంగా ఉండరాదని ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల బిజే ంద్రారెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎంపిడివో కార్యాలయ ప్రాంగణంలో వెలుగు ఐక్య సంఘం సభ్యులచే వైఎస్సార్ చేయూత, స్త్రీ నిధి చెక్కుల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళల అభ్యున్నతి కోసం వైఎస్సార్ చేయూత, స్త్రీ నిధి పథకాలను ప్రవేశపెట్టారని ఈ పథకాలతో మహిళలు ఎంతో అభివృద్ధి చెందారన్నారు. 2019 ఎన్నికల ముందు గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు రైతుల రుణమాఫీ, డ్వాక్రా సంఘాల రుణమాఫీ, బ్యాంకుల నుండి బంగారు విడిపిస్తామని చెప్పి ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చకపోగా తిరిగి ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తుండడంతో కొన్ని ఉచిత హామీలను తీసుకువచ్చి ప్రజలను మోసం చేసే విధంగా ప్రచారం చేస్తున్నరన్నారు. తెలుగుదేశం నాయకుల మాటలు ఎవరు నమ్మే పరిస్థితి లేదన్నారు. 2014 నుండి 2019 వరకు తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు ప్రజలకు ఏమి చేశారో పొదుపు మహిళలకు, విద్యార్థులకు, రైతులకు వారి అకౌంట్లల్లో ఎంత డబ్బు జమ చేశారో, 2019 నుండి 2024 వరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థులకు, మహిళలకు, రైతులకు వారి అకౌంట్లల్లో ఎంత డబ్బు వేశారో ప్రజలు బేరిజు వేసుకోవాలన్నారు. ఇచ్చిన హామీలనే కాకుండా ఇవ్వని హామీలను కూడా నెరవేర్చి డబ్బులు నేరుగా ప్రజల అకౌంట్లల్లోకి జమ చేయడం జరుగుతుందన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజల కోసం ఆరోగ్యశ్రీ, రైతులకు ఉచిత విద్యుత్, విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్‌మెంట్ వంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడంతో బడుగు, బలహీన వర్గాల వారు అభివృద్ధి చెందారన్నారు. ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు 90శాతం సంక్షేమ పథకాలు అందించారని ప్రజలకు మేలు జరిగితేనే తమకు ఓటు వేయాలని ఆయన కోరడం జరిగిందన్నారున. సూపర్‌సిక్ ్స పథకాలతో మరోకమారు ప్రజలను మోసం చేసేందుకు తెలుగుదేశం పార్టీ నాయకులు వస్తున్నారని వారి మాటలను ఎవరు నమ్మవద్దని కోరారు. ఆళ్లగడ్డ నియోజకవర్గాన్ని ఎవరు అభివృద్ధి చేశారో ప్రజలకు తెలుసునని ఎప్పుడు ప్రజల సంక్షేమాన్ని కోరుకున్నామమే తప్ప వారి అంతు చూస్తాం వీరి అంతుచూస్తామని ఎప్పుడు బెదిరింపులకు పాల్పడలేదన్నారు. అభి వృద్ధే గంగుల కుటుంబం మాట అని చేసిన మంచి పనులు చూసి ఓట్లు అడ గాలే తప్ప దౌర్జన్యం మాటలు, ఇతరులను భయపెట్టే మాటలు మాట్లాడకూడదని సూ చించారు. అనంతరం ఐక్య సంఘం లీడర్ల తో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రె డ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిం చారు. ఈ సమావేశంలో వైసీపీ జిల్లా జేసీ ఎస్ కో ఆర్డినేటర్ షేక్ బాబు లాల్, మండల అధ్యక్షులు వీరభద్రుడు, మండల కన్వీనర్ కుమాం ‍రెడ్డి, రాష్ట్ర డైరెక ్టర్ బాలవిద్య, ప్రజల గురించి మాట్లాడారు . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తులశమ్మ, మండల ఉపాధ ్యక్షులు ముల్లా రఫి, ఎంపిటిసి పత్తి నారాయణ, రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి వెంకటరమణ, ఉపసర్పంచ్ మహమ్మద్ సోహెల్, మండల వైసీపీ యువజన సంఘం అధ్యక్షులు వలిసారిగా షరీఫ్, వెలుగు ఏరియా కోఆర్డినేటర్ దానం, ఏపీఎం నాగమ్మ, ఇన్‌చార్ ్జ ఎంపిడివో రాజేంద్రప్రసాద్, వైసీపీ నాయకులు వలిసారిగా షరీఫ్, ఖాదర్ బాషా, మార్కెట్ యార్డు డైరెక్టర్ జాబీర్, వార్డు సభ్యులు బురానుద్దీన్ , ఎంపిటిసిలు లక్ష్మిరెడ్డి, ఫయాజ్, సర్పంచ్‌లు బంగారు షరీఫ్, గోవిందయ్య, లక్ష్మిదేవి, ప్రతాప్‌రెడ్డి, మేట్ల మహే శ్వరరెడ్డి, బొల్లవరం శ్రీనివాసరెడ్డి, వెలుగు సభ్యులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సస్యశ్యామలం కావాలంటే వేదావతి ప్రాజెక్టుతోనే సాధ్యం..



**ఆలూరు, మార్చి 13, ప్రభాతవార్త :** ఆలూరు నియోజకవర్గం సస్యశ్యామలం కావాలంటే వేదావతి ప్రాజెక్టు నిర్మాణంతోనే సాధ్యమని ఆలూరు తెదేపా మాజీ ఇంచార్ ్జ వీరభద్రగౌడ్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఆయన వ్యక్తిగత కార్యాలయంలో ఆలూరు నియోజకవర్గంలోని 6మండలాల నుండి వచ్చిన తెదేపా సీనియర్ నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వీరభద్రగౌడ్ మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో ముఖ్యంగా తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వస్తుందని దీంతో నియోజకవర్గంలో తాగునీటి సమస్యను తీరుస్తామని హామీ ఇచ్చారు. అలాగే తెదేపా హయాంలోనే వేదావతి ప్రాజెక్టు నిర్మాణంకు శ్రీకారం చుట్టామన్నారు. వైకాపా పార్టీ కాలయాపన చేసి అర్థాంతరంగా పనులను ఆపేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న వేదావతి, నగరడోన ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేస్తామని పేర్కొన్నారు. 2024 ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. ఆయా మండలాల నుండి వచ్చిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే జగనన్న ప్రభుత్వ లక్ష్యం



**వెల్దుర్తి, మార్చి13, ప్రభాతవార్త :** మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే జగనన్న ప్రభుత్వ లక్ష్యం అని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తి ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో బుధవారం వైకెపి ఏపిఎం చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించిన వైఎస్సార్ చేయూత 4వ విడత కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీదేవి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి, ఏపిఎం చంద్రశేఖర్, వైకాపా నాయకులు, వైకెపి సిబ ్బంది, పొదుపు మహిళలు పూలబొకెలు అందించి, పూలు చల్లి ఘనంగా సా ్వగతం పలికారు. ఎమ్మెల్యే శ్రీదేవి సబాస్థలికి చేరుకొని జ్యోతిప్రజలన చేశారు. మండలంలోని 3839 మంది అక్కచెల్లెమ్మలకు వైఎస్సార్ చేయూత 4వ విడత కింద రూ.7కోట్ల 19లక్షల 81వేల 250 రుపాయల చెక్కును ఎమ్మెల్యే శ్రీదేవి పొదుపుమహిళలకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ జగనన్న ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పొదుపు మహిళలకు 45 నుంచి 60 సంవత్సరాలలోపు మహిళలకు ప్రతి ఏడాది రూ.18,750 రుపాయల చొప్పున అందిస్తూ నేడు నాలుగవ విడత కింద అందించడం సంతోషకర విషయమన్నారు. మహిళలకు జగనన్న పెద్దన్నగా నిలిచి మన కష్టాలన్నీ తీరుస్తున్నాడన్నారు. కరోనా కష్ట కాలంలో సైతం నవరత్నాలను అమలు చేసి సంక్షేమ ఫలాలైనా ఆసరా, అమ్మఒడి, చేయూత లాంటి పథకాలను మహిళలకు అందించి వారి మన్ననలు పొందిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. ఇలాంటి పథకాలు కొనసాగాలన్న మరల జగనన్ననే మనమంతా కలిసి ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. నాడు నన్ను ఏ విధంగా ఆదరించి మీ ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారో అదేవిధంగా మరల నన్ను మీ ఆత్మీయురాలిగా ఆశీర్వదించాలని ఎమ్మెల్యే శ్రీదేవి కోరారు. అందుకు పొదుపు మహిళలు మాట్లాడుతూ తమకు అడగకుండా అన్ని ఇస్తున్న జగనన్నను, మండలంలో ఎన్నో అభివృద్ధి పనులు చేస్తూ తమకు సంక్షేమ ఫలాలను అందించేందుకు సహకరిస్తున్న ఎమ్మెల్యే శ్రీదేవికి రుణపడి ఉంటామని రాబోవు ఎన్నికల్లో మీకే మా మద్దతు అని తెలిపారు. ముందుగా మండలంలోని చెరుకులపాడు గ్రామంలో రూ.40లక్షల ఎంపి నిధులతో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి క్రిష్ణగిరి ఎంపిపి కంగాటివెంకటరామిరెడ్డి, గ్రామసర్పంచ్ బోయరాములమ్మ, వైఎస్ ఎంపిపి బత్తిన రాజేశ్వరి, గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి, జడ్పీటిసి దాదిపోగు సుంకన్న, ఎంపిడిఓ శివశంకరప్ప, వ్యవసాయ సలహామండలి ఛైర్మెన్ కొత్తూరు వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ ముత్యాల శైలజ దేవరాజ్, వైకెపి ఏపిఎం చంద్రశేఖర్, పిఆర్ ఏఇ సురేంద్రరెడ్డి, ఎంపిటిసిలు నాయకంటి చిట్టెమ్మ, ముత్యాల దేవమ్మ, నాయకులు మాధవస్వామి, వెంకటనాయుడు, జియస్. ఆరిఫ్, దేవరాజ్, పెద్దన్న, రాజు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వైకెపి సిసిలు, గ్రామైఖ్యసంఘాల, పొదుపుసంఘాల మహిళలు, విఓలు తదితరులు పాల్గొన్నారు.

## చితికిపోయిన బతుకులకు జీవం ఇచ్చిన జగన్..

:-జగన్ చిత్ర పటానికి పాలాభిషేకం వైద్య సిబ్బంది..



**కోసిగి, మార్చి 13, ప్రభాతవార్త :** ఆరిపోయిన దీపానికి అండగా నిలిచి చితికిపోయిన బతుకులకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జీవం పోశాడని వైద్య, ఆరోగ్య సిబ్బంది ఆనంద బాష్పలు రాల్చా రు..ఎన్నో ఎళ్ల నుండి తక్కువ జీతంకు పని చేస్తున్న కాంట్రాక్టు ఆరోగ్య సిబ్బందిని రెగ్యులర్ చేయడంతో సంతోషంతో బుధవారం స్థానిక పిహెచ్‌సిలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మనోజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్ర పటానికి పాలభిషేకం చేసారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ జీవితాలకు వెలుగు నిచ్చిన జగన్ మోహన్‌రెడ్డి తమకు దేవుడయ్యాడ న్నారు.. 22 సంవత్సరాల నుండి తాము కాంట్రాక్టు పద్ధతిలో ఆరోగ ్య శాఖలో సేవలను అందిస్తున్నప్పటికి రెగ్యులర్ కాకపోవడంతో చితికిపోయామన్నారు.. ఎన్ని ప్రభుత్వాలు మారినా తమ జీవితాలు మారలేదని, అయితే జగనన్న ముఖ్యమంత్రి అయిన తరువాత తమ బాధలను గుర్తించాడని, ఇందులో బాగంగానే తక్కువ జీతానికి ఆరోగ్య సేవలను అందిస్తున్న తమను రెగ్యులర్ చేసి ఉత్తర్వులు ఇవ్వడం ఎంతో సంతోషకరమన్నారు.. తమకు నిజమైన దేవుడు జగన్‌మోహన్‌రెడ్డి అని అందుకే ఆయన చిత్ర పటానికి పాభిషేకం చేస్తున్నామని కన్నీటి పర్యంతమయ్యారు..ఇందుకు సహకరించిన మంత్రాలయం ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి, మురలీమోహన్‌రెడ్డిలకు సదా రుణపగి ఉంటామన్నారు.. డాక్టర్లు రజిత, వైద్య సూపర్‌వైజర్లు శ్రీని వాసులు, రాము, ఆరోగ్య కార్యకర్తలు కృపా నందం, బలరామ్, మధుమతి, ఆశాలత, ఫార్మాసిస్టు సులోచన, ముక్కన్న, పాల్గొన్నారు..

## పోలింగ్ స్టేషన్‌ల స్థానము, పేర్లు మార్పు



**కర్నూలు, మార్చి 13, ప్రభాతవార్త :** 43 పోలింగ్ స్టేషన్‌ల లోకేషన్ మార్పు మరియు 107 పోలింగ్ స్టేషన్‌ల పేరు మార్పు జరిగినది, ఈ విషయం విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపిన జిల్లా ఎలక్ట్రోల్ అధికారి/జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన ఆదేశించారు. కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరించి ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌ల రాండమైజేషన్ దానికి సంబంధించిన శిక్షణ, ఎంసిఎంసి సిబ్బందికి శిక్షణ, కొన్ని పోలింగ్ స్టేషన్ ల పేర్ల మార్పు- స్థానం మార్పు జరిగిందని జిల్లా ఎలక్ట్రోల్ అధికారి/జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో తెలియజేశారు. బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్ నందు రాజకీయ పార్టీల ప్రతినిధుల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎలక్ట్రోల్ అధికారి మాట్లాడుతూ... 43 పోలింగ్ స్టేషన్‌ల లోకేషన్ మార్పు , 107 పోలింగ్ స్టేషన్‌ల పేరు మార్పు చేయడం జరిగిందని తెలిపారు. ఈ విషయం పై రిటర్నింగ్ అధికారులు మరియు రాజకీయ పార్టీ ప్రతినిధులు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. 18 ఆక్సిలరీ ( సహాయక ) పోలింగ్ స్టేషనులకు అనుమతి వచ్చిందని , ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల హేతుబద్ధీకరణ ( రాండమైజేషన్ ) దానికి సంబంధించిన శిక్షణ, ఎం సి సి సిబ్బందికి , సాంకేతిక బృందాలకు కూడా శిక్షణ ఇవ్వడం జరిగిందని రాజకీయ పార్టీ ప్రతినిధుల తెలియజేశారు. సింగిల్ విండో ద్వారా అభ్యర్థులకు , పార్టీలకు అనుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కంప్లైంట్ సెల్ ,మీడియా మానిటరింగ్ సెల్, సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ లు కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశానికి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఎం.జాన్ విల్సన్ , తెలుగుదేశం పార్టీ తరఫున షేక్ సజ్జాద్ అహ్మద్ మరియు ఎలక్షన్ సెల్ సూపరిండెంట్ మురళి పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సభకు భారీ ఏర్పాట్లు

- సత్తా చాటడానికి ఎమ్మెల్యే కాటసాని యత్నం
- ఎన్నికల ముందు సీఎం సభతో ఉత్సాహంలో వైసీపీ శ్రేణులు
- ఒక్క కొలిమిగుండ్ల మండలం నుండే 200కు పైగా వాహనాలు





**కొలిమిగుండ్ల, మార్చి13, ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బనగానపల్లె పర్యటన అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. సీఎం సభను ఎలాగైనా విజయవంతంచేసి నియోజకవర్గంలో తన పట్టును నిలుపుకోవడానికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పెద్దఎత్తున కసరత్తు ప్రారంభించారు. నియోజకవర్గం నలుమూలల నుండి 1000కి పైగా వాహనాల్లో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలను తరలించడానికి వైసీపీ నేతలు పెద్దఎత్తున ఏర్పాటు ్ల చేశారు. మరో నాలుగైదు రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో బనగానపల్లెలో ముఖ్యమంత్రి పర్యటన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి టానిక్ వంటిదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. రూ.22కోట్ల నిధులతో బనగానపల్లె పట్టణంలో ఏర్పాటుచేసిన ఏరియా ఆసుపత్రిని ప్రారంభించడానికి ఎలాగైనా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తీసుకురావాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి చాలా కాలంగా ప్రయత్నిస్తున్నారు. అయితే ముఖ్యమంత్రి పర్యటన తరుచు వాయిదాలుపడడం, ఎన్నికలు సమీపిస్తుండడంతో సీఎం సభ ఉండకపోవచ్చున్న ఆందోళన వైసీపీ శ్రేణుల్లో వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ్డ ప్రత్యేక పట్టుదలతో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని బనగానపల్లె పట్టణానికి తీసుకురావడంతో సఫలీకృతమయ్యారని చెప్పవచ్చు. ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభంతోపాటు సీఎం సభను ఏర్పాటుచేసి ఎలాగైనా వచ్చే ఎన్నికల్లో విజయం సాధించాలనే పట్టుదలతో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రయత్నిస్తున్నారు. ఏది ఏమైనా ఎన్నికల ముందు సీఎం సభ వైసీపీ శ్రేణులకు కొత్త ఉత్సాహాన్ని ఇస్తుందనడంలో ఎటువంటి అతిశయోక్తిలేదు.

## పేదల పక్షపాతి ముఖ్యమంత్రి జగన్..!

:- జగనన్న సుపరిపాలన స్వర్ణయుగం :- ఆలూరు వైకాపా ఇంచార్జ్ బి విరుపాక్షి



**ఆలూరు/హొళగుంద, మార్చి 13, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి అని ఆలూరు వైకాపా ఇంచార్జ్ బి విరుపాక్షి అన్నారు. బుధవారం ఆలూరు నియోజకవర్గంలోని హొళగుంద మండలంలో హెబ్బటం, ఇంగళదహాల్, కొత్తూరు, పెద్దగోనెహాల్ గ్రామాల్లో విస్తృత పర్యటనకు విచ్చేసిన ఆయనకు ఆయా గ్రామాల్లోని వైకాపా సీనియర్ నాయకులు, కార్యకర్తలు పూలమాలతో అడుగడుగునా ఘనస్వాగతం పలికారు. హెబ్బటం గ్రామంలో వైకాపా నాయకులు, కార్యకర్తలతో కలిసి గడప గడపకు వెళుతూ నన్నుఒకసారి ఆదరించి..ఆశీర్వదించమని..కోరుతూ గ్రామంలో ఏర్పాటు చేసిన దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి జిల్లా జేసిఎస్ కోఆర్డినేటర్ తెర్నేకల్ సురేంద్రరెడ్డి, అసెంబ్లీ జేసిఎస్ కోఆర్డినేటర్ ఓబులేషు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బుజ్జమ్మ బావ శేషప్ప, మండల కన్వినర్ షఫీవుల్లాతో కలిసి వైఎస్సార్‌కు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న నాలుగున్నరేళ్ల సుపరిపాలన స్వర్ణయుగంలా ఉందన్నారు. భారతదేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయనటువంటి సంక్షేమ పాలనను 58నెలల కాలంలో చేసి చూపించిన ఘనత ఒక్క జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట తప్పకుండ నెరవేర్చిన ఒకేఒక్క నాయకుడు సిఎం జగన్ అన్నారు. రాష్ట్రంలో 30లక్షల మంది అక్కచెల్లెమ్మలకు సొంత ఇళ్ల స్థలాలు ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో రైతన్నలు ఎలాంటి ఇబ్బందులు పడకుండ ఉండేందుకు ప్రతి గ్రామంలో రైతుభరోసా కేం ద్రాలు ఏర్పాటు చేసి సబ్సీడీ కింద నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందచేసి రైతన్నలకు పెద్దపీత వేశారన్నారు. ఆలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలన్నదే తన కల అని విరుపాక్షి అన్నారు. ఆలూరు నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలకు సేవ చేయడానికి నన్ను ఒకసారి మీ బిడ్డగా ఆశీర్వదించాలని కోరారు. నేను ప్రజాసేవ చేయడానికే వచ్చానని నాకు డబ్బు మీద ఆశ లేదు పేదల లక్ష్యం కోసమే పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. హెబ్బటం గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 10వత తరగతి విద్యార్థులకు ప్యాడ్‌లను పంపిణీ చేశారు. ఇంగళదహాల్ గ్రామంలో వైకాపా సీనియర్ నాయకులు ప్రహ్లాదరెడ్డి నివాసంలో, ఇంగళదహాల్ గ్రామ సర్పంచ్ వెంకటరామిరెడ్డి, గోనెహాల్ సర్పంచ్ వెంకట్‌రెడ్డి నివాసంలో అలాగే ఎండి హళ్లి గ్రామంలో వైకాపా యువ నాయకుడు కురువ రంగస్వామి, మదీనాసాబ్ నివాసంలో విరుపాక్షిని శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్‌కె గిరి, సీనియర్ నాయకులు రామకృష్ణ, ముద్దటమాగి వెంకటేష్, హెబ్బటం యువ నాయకులు నందీష్, శ్రీనివాస్‌రెడ్డి, తిక్కన్న, ఉప సర్పంచ్ వెంకటరాముడు, సచివాల య కన్వినర్లు, రైతు సంఘం అధ్యక్షులు, విద్యాకమిటీ చైర్మన్లు, సొసైటీ చైర్మన్లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్దే వైసిపి లక్ష్యం

- ఎంఎల్‌ఏ శిల్పా చక్రపాణిరెడ్డి



**ఆత్మకూరు మార్చి13, ప్రభాతవార్త:** పట్టణ అభివృద్దే లక్ష్యంగా వైసిపి ప్రభుత్వం ముందుకు వెళ్తొందని ఆంధ్రప్రదేశ్ ఎథిక్స్ కమిటి చైర్మన్ శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 14వ వార్డు పరిధిలో నూతన డ్రైనేజి కాల్వలకు భూమి పూజ చేశారు. ముందుగా 16వ వార్డు కౌన్సిలర్లు కురుపాటి విజయ్‌చౌదరి, 14వ వార్డు కౌన్సిలర్ మహ్మద్ హుసేన్, పాన్‌బాష, పట్టణ ఉపాధ్యాక్షులు వరకవి నాగరాజులు గౌరవ ప్రధంగా ఆహ్వానం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఎల్ఏ శిల్పా మాట్లాడుతూ పట్టణానికి నూతన సీసీ రోడ్లు డ్రైనేజి కాల్వలు, మంచి నీటి సమస్యలు, విద్యుత్ దీపాలు, వేసవి కాలంలో ప్రజల దాహార్తీనీ తీర్చే విదంగా అభివృద్ధి పనులు కొనసాగించడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం పట్టణ ప్రజలకు త్రాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని విదాలుగా చర్యలు తీసుకున్నామని అన్నారు. అర్హులైన లబ్దిదారులకు సిఎం రీలివ్ ఫండ్ క్రింద 140మందికి రూ.80లక్షల పైగా చెక్కుల పంపిణి... అర్హులైన లబ్దిదారులకు సిఎం రీలీవ్ ఫండ్ క్రింద ఆర్థిక స్థోమత లేని కుటుంబాలకు ఆనారోగ్యంగా ఇబ్బందులు పడుతున్న వారికి భరోసా కల్పించేందుకు వైసిపి ప్రభుత్వం ముందుంటుందని ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. సిఎం రీలీవ్ ఫండ్ క్రింద 140మందికి అర్హులైన లబ్దిదారులకు రూ.80లక్షలకు పైగా ఆత్మకూరు పట్టణంలోని వైసిపి పార్టీ కార్యాలయంలో చెక్కులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎన్ఎస్.సయ్యద్ మీర్, సీనియర్ నాయకులు కుందూరు శివారెడ్డి, కౌన్సిలర్లు మారుబోతుల విజయ్, సుల్తాన్, సింగిల్ విండో మాజీ చైర్మన్ జడ్.శ్రీనివాసరెడ్డి, సచివాలయ కన్వీనర్ డీలర్ రమణ, మునీర్ బాష, వరాల మాలిక్, షంషూర్, లక్ష్మిరెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గాజులదిన్నెలో సిపిడబ్ల్యుఎస్ స్కీమును ప్రారంభించిన ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి, బుట్టా రేణుక

**గోనెగండ్ల మార్చి 13 ప్రభాతవార్త :** మండల పరిధిలోని గాజులదిన్నె ప్రాజెక్టులోని సీపీడబ్ల్యుఎస్ స్కీమును పనులను బుధవారం ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి, ఎమ్మిగనూరు సమన్వయకర్త శ్రీమతి బుట్టా రేణుక ప్రారంభించారు. ఈ సందర ్భంగా ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ గాజులదిన్నె ప్రాజెక్టులోని సీపీడబ్ల్యుఎస్ స్కీము పనులకు భూమిపూజ చేశారు. అలాగే స్కీము ద్వార 14 గ్రామాలకు తాగునీరు అందుతుందని ఆయన తెలిపారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని 14 గ్రామాలకు తాగునీరు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు గాను ఈస్కీమును ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నసురుద్దీన్, మండల కన్వీనర్ బసిరెడ్డి, బుట్టా నీలకంఠ, మండల యూత్ అధ్యక్షుడు టి.బందెనవాజ్, మార్కెట్ యార్డు వైస్‌చైర్మన్ మన్సూర్, భాస ్కర్‌రెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

